Series #CDBA

**SET-4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **57**

रोल नं.
Roll No. | | | | | | | | |

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- **18** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్నా పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Please check that this question paper contains **18** questions.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు – తెలంగాణ
# TELUGU - TELANGANA

*निर्धारित समय : **3** घण्टे*
*Time allowed : **3** hours*

*अधिकतम अंक : **80***
*Maximum Marks : **80***

## General Instructions :

1. Question paper is divided in **4** Sections.
2. It has **18** questions.
3. Section – A has **1** question from **1** to **1**.
4. Section – B has **2** question from **2** to **3**.
5. Section – C has **9** question from **4** to **12**.
6. Section – D has **6** question from **13** to **18**.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో **4** విభాగాలున్నాయి.
2. ఇందులో **18** ప్రశ్నాలున్నాయి.
3. విభాగం – A లో **1** నుండి **1** వరకు మొత్తం **1** ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో **2** నుండి **3** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో **4** నుండి **12** వరకు మొత్తం **9** ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో **13** నుండి **18** వరకు మొత్తం **6** ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

### విభాగం – 'ఏ'

1. (A) కింది గద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 2 = 8**

శిల, లోహము, దారువు, మృత్తిక మున్నగు పదార్థములతో మూర్తులను, మందిరములను నిర్మించువిద్య శిల్పకళ యనఁబడును. దేవాలయములను, విగ్రహములను, రథములను, రాజప్రాసాదములను నిర్మించుట భారతదేశమునందతి ప్రాచీన కాలమునందే యారంభమయ్యెను.

కృష్ణాతీరమందలి అమరావతిలో పెక్కుసుందర శిల్పములు లభించినవి. ఇవి శాతవాహనాంధ్రరాజుల నాటి(వి. శిల్పులచేతులలో రాతిబండలు, వెన్న ముద్దలవలె కరిగి కోరిన రూపములు ధరించును. అమరావతిలో, హంపిలో, అజంతా గుహలలో ఆంధ్రశిల్పుల ఉలితాకులచే బండరాళ్ళు పూర్ణకుంభములుగా, పద్మశాలలుగా, ధర్మచక్రములుగా రూపుదాల్చినవి. ఎల్లోరా యందలి కైలాస దేవాలయము శిల్పుల ప్రతిభకు గొప్ప నిదర్శనము. ఇందలి విగ్రహములు దేవాలయములు, ప్రాకారములు, ధ్వజస్తంభములు – అన్నియు ఒక్క శిలయందే తొలువ(బడి యున్నవి. ఇది యెంత యద్భుత విషయము !

భారతీయ శిల్ప విద్యలో స్తంభనిర్మాణము ప్రత్యేకముగా కొనియాడ(దగినది. ఒక పెద్దస్తంభములో(గొన్ని చిన్న స్తంభములను జెక్కి వానిచేత సంగీతము పాడించిన శిల్పి మహిమనేమని వర్ణింప(గలము ? హంపి యందలి విఠలాలయమునను, మధురయందలి మీనాక్షి యాలము నందును సప్తస్వరములను బలుకు స్తంభములు గలవు. లేపాక్షి దేవాలయమున నేల నంటక చూరునుండి వ్రేలాడు స్తంభములు గలవు. శిల్పి చాతుర్యమునకు ఇంతకంటె నిదర్శనమేమి కావలయును ? హనుమకొండ యందలి వేయి స్తంభములగుడి కాకతీయ చక్రవర్తుల పాలనలో శిల్పకళ పొందిన యున్నతదశకు(జక్కని తార్కాణము. నందీశ్వరుని మూర్తిని శిల్పించుటయందు దాక్షిణాత్య శిల్పులు ప్రదర్శించిన నైపుణ్యము వర్ణనాతీతము. మైసూరు, తంజావూరు, హనుమకొండ లేపాక్షి దేవాలయము లందలి నంది విగ్రహములు సౌందర్యమునొలుక(బో యుచుండును. పిడికెడు కొమ్ములతో, ముద్దు లొల్కు, మూపురములతో, ముచ్చటైన గంగడోలుతో ఈ నందీశ్వరమూర్తులు సంచారము చాలించి సేదదీర్చుకొనుచున్న సజీవవృషభ రాజములా యనిప్రకొల్పును. 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్యా' అన్న కీ.శే. బాపిరాజుగారి గీతము జీవకళ యుట్టిపడు లేపాక్షి నందీశ్వరమూర్తిని చెక్కిన ఆంధ్రశిల్పి కీర్తికి పతాక.

**ప్రశ్నలు :**

(i) కృష్ణాతీరంలో ఉన్న క్షేత్రం ఏది ?

(A) అమరావతి (B) మహానంది

(C) కాళి (D) వేములవాడ

(ii) హంపి దేనికి ప్రసిద్ధి చెందినది ?

(A) చిత్రాలకు (B) శిల్పాలకు

(C) క్రీడలకు (D) వంటలకు

(iii) కైలాస దేవాలయం ఉన్న చేటు ఏది ?

(A) అంజతా (B) లేపాక్షి

(C) ఎల్లోరా (D) హంపి

(iv) కాకతీయుల శిల్పకళకు తార్కాణం.

(A) అమరావతి (B) హంపి

(C) వేయిస్తంభముల గుడి (D) లేపాక్షి

**లేదా (OR)**

1. (B) తెలుగుకు సుసంపన్నమైన మౌఖిక, లిఖిత సాహిత్య సంప్రదాయం ఉంది. 'హితేన సహితం సాహిత్యం' – అంటే మేలును చేకూర్చేది సాహిత్యం అని అర్థం. సాహిత్యం ఒకజాతి సంస్కృతికి అద్భుతమైన లిఖితాధారం. అంతేకాకుండా భాషాపరిణామాన్ని తెలియజెప్పే సాధనం కూడా. మానవుణ్ణి పశుత్వం నుండి పరమేశ్వరత్వం వైపుకి నడిపించే ప్రాథమిక సూత్రాలు కలిగినది సాహిత్యం. ఇది మనిషిని మనీషిలా తీర్చిదిద్దుతుంది. ఒకజాతి సాహిత్య సంప్రదాయం సాంస్కృతిక విలువలతోపాటు ఇతర జాతులకంటే భిన్నంగా విలువలతో కూడిన ఒక ప్రత్యేకముద్రని కలిగివుంటుంది. అటువంటి విశేషాలెన్నో మన ప్రాచీన తెలుగుసాహిత్యంలో కుప్పలుతెప్పలుగా ఉన్నాయి. అంతటి వైభవోపేతమైన మన ప్రాచీన సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు, పోతన వంటి ఎంతోమంది కవులు ఈ జాతికి చిరస్మరణీయులు.

తెలుగువాడైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ లభిస్తున్న తెలుగువాళ్ళ తొలి సాహిత్యం. ఇది పైశాచీ ప్రాకృతంలో ఉంది. తెలుగు భాష రెండువేల ఏళ్ళకు ముందే వాడుకలో ఉందనడానికి గాథాసప్తశతి తిరుగులేని ఆధారం. లభిస్తున్న తొలి తెలుగు కావ్య సాహిత్యం నన్నయ రాసిన ఆంధ్ర మహాభారతం రెండున్నర పర్వాలు. నన్నయకు ముందున్న సాహిత్యం ఎంతో ఉంది. కన్నడ భాషలో ఆదికవిగా పేర్కొంటున్న పంపడు తెలుగువాడే. ప్రాచీన తెలుగు సాహిత్యం ఎక్కువగా ఛందస్సులోనే ఉంది. 10వ శతాబ్దికి చెందిన మల్లియ రేచన రాసిన కవిజనాశ్రయం తెలుగులో లభిస్తున్న తొలి ఛందోగ్రంథం.

తెలుగులో కావ్యసంప్రదాయం ముందు రోజుల్లోనే చాలా గొప్పగా ఉంది. "కవిత్రయ భారతం" మన దేశంలోనే విశిష్ట గ్రంథం. మన కవిత్రయ భారతం సంస్కృత భారత పరిష్కరణకు ఉపయోగపడిందంటే మన రచనా సంప్రదాయం ఎంతటి విలువైందో అందరికీ అర్థమౌతుంది.
అన్నమయ్యలా రోజుకో కీర్తన రాస్తూ ముప్పై రెండువేల (32,000) కీర్తనలు రాసిన వాగ్గేయకారుడు ఇతర ప్రపంచ భాషల్లో లేరు. వాటిని రాగిరేకుల్లోకి ఎక్కించారు. ఇంత పెద్ద మొత్తంలో సాహిత్యాన్ని రాగిరేకుల్లో చెక్కిన సంఘటన చాలా అరుదైంది, ఇతర ప్రపంచ భాషల్లో లేనిది. వాటిని రాగిరేకులపై చెక్కడానికి అనుసరించిన పద్ధతులపై ఊహలే తప్పా, ఇప్పటికీ మనం సరైన సమాచారాన్ని గుర్తించలేకపోతున్నాం.

ఇక తెలుగులో అష్టావధానం, శతావధానం అనే భాషా ప్రజ్ఞా ప్రదర్శన (test on multiple facets) మన తెలుగు గొప్పతనాన్ని చెప్పుకోడానికి చక్కని ఉదాహరణ. ఇట్లాంటివి ప్రపంచంలో మరి ఏ ఇతర భాషల్లోనూ లేవు. మన భాష నుండే ఇతర భాషలకు వ్యాపించాయి.

జానపద సాహిత్యం, ఇతిహాసం, పురాణం, కావ్యం, ఉదాహరణం, ద్విపద, శతకం, ప్రబంధం, కీర్తన, యక్షగానం, సంగీతం, నాటకం, నవల, కథ, వచనకవిత, వ్యాసం, స్వీయ చరిత్ర, జీవిత చరిత్రలు, యాత్రా కథనాలు, పత్రికా రచన, రేడియో, టి.వీ. మాధ్యమాలకు అనుగుణంగా మలుచుకున్న సాహిత్య ప్రక్రియలు... ఇలా ఎన్నో విశేషాలు తెలుగు సాహిత్యంలో చోటు చేసుకున్నాయి.

ఆధునిక సాహిత్యంలో ప్రగతిశీల భావాలు ఉండాలనేది ఒక అంశంగా ముదుకొచ్చింది. దాంతో వాస్తవికత, సాంఘిక సమస్యలు, సమకాలీన సమాజం వర్తమాన తెలుగు సాహిత్యాన్ని అత్యధికభాగం ఆవరించుకుంది. తెలుగు సాహిత్యం వైశిష్ట్యంలోనూ, వైవిధ్యంలోనూ ఏ సాహిత్యానికీ తీసిపోదు. తెలుగు సాహిత్య విశిష్ట వారసత్వం, సంప్రదాయాన్ని కొనసాగించాల్సిన బాధ్యత తెలుగు వారందరిపై ఉంది.

ప్రశ్నలు :

(i) కవిజనాశ్రయము అనే ఛందోగ్రంథము వ్రాసిన కవి ఎవరు ?

(A) నన్నయ (B) తిక్కన

(C) రేచన (D) గుణాఢ్యుడు

(ii) అన్నమయ్య ఎన్ని కీర్తనలు రాశాలు ?

(A) పదునాలుగు వేల కీర్తనలు (B) నలభై వేలకి పైబడిన కీర్తనలు

(C) ముప్పై రెండువేల కీర్తనలు (D) ముప్పై ఆరువేల కీర్తనలు

(iii) గుణాఢ్యుడు వ్రాసిన గ్రంథము ఏది ?

(A) బృహత్కథ (B) కవిజనాశ్రయం

(C) ఆంధ్ర మహాభారతం (D) గాథాసప్తశతి

(iv) సాహిత్యమనగా అర్థం ............ ?

(A) మనిషిని మనీషిలా చేసేది

(B) హితం కానిది

(C) భాషాపరిణామాన్ని తెలియజెప్పేది

(D) మేలును చేకూర్చేది

## విభాగం – 'బి'

2. కింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **$1 \times 4 = 4$**

హన్మకొండ జిల్లా, మడికొండ గ్రామం వివేకవర్ధని పాఠశాలలో చదువుతున్న అభిలాష్, తన పాఠశాలలో సెప్టెంబర్ 9న జరిగిన తెలంగాణ భాషా దినోత్సవపు వేడుకలను వివరిస్తూ, విజయవాడ సత్యనారాయణపురం చైతన్య పాఠశాలలో చదువుతున్న సుశీల్ కుమార్ కు రాసినట్లుగా లేఖ రాయండి.

3. కింది ప్రక్రియలలో ఒక దానికి (1) **100** పదాలలో జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) **దినచర్య**

నీ పేరు కార్తీక్, వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నావు. సెప్టెంబరు, 5న గురు పూజోత్సవము సందర్భంగా మీ పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీలలో నీవు ప్రథమ బహుమతిని గెలుచుకున్నావు. మీ ప్రధానోపాధ్యాయులు, నిన్ను అభినందించారు. ఈ సందర్భంగా నీకు కలిగిన భావనలు, దినచర్య రూపంలో రాయండి.

(ii) **వార్తా నివేదిక**

ఇటీవల, మీ నగంరోలని వికలాంగ పిల్లలతో సంఘానికి సహాయం చేయడానికి నిధుల సేకరణ కోసం నగరంలోని స్థానిక కళాకారుల సహాయంతో మీ పాఠశాల ద్వారా సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ విషయాన్ని కింద ఇచ్చిన పదాలను ఉపయోగించి, ఏదైనా తెలుగు దినపత్రికకు వార్తా నివేదికను తయారు చేయండి.

**పదాలు**

నిధుల సేకరణ కార్యక్రమం – గణతంత్ర దినోత్సవం సందర్భంగా – స్థానికి సంగీత విద్వాంసులు, గాయకులు–. పోస్టర్లు మరియు స్థానిక కాలనీల సందర్శనల–విద్యాశాఖ మంత్రి ముఖ్య అతిథి – 2 లక్షల చెక్కు ప్రదానం –వీల్ చైర్లు బహూకరణ.

## విభాగం – 'సి'

4. సంధులకు చెందిన కింది వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) కింది వానిలో ద్విరుక్తటకార సంధికి ఉదాహరణను గుర్తించండి.

(A) మొట్టమొదట (B) చిట్టచివర

(C) కట్టెదుట (D) భయపెట్టు

(ii) పరుషములు అనగా ________

(A) తేలికగా పలుకబడునవి (B) కఠినముగా పలుకబడునవి

(C) సామాన్యముగా పలుకబడునవి (D) ఉదాత్తముగా పలుకబడునవి

(iii) 'తత్సమములు' – అనగా

(A) తెలుగు భాషకు సమానమైనవి

(B) కేవలము ప్రాకృత భాషకు సమానమైనవి

(C) సంస్కృత ప్రాకృతములకు సమానమైనవి

(D) అన్ని భాషలకు సమానమైనవి

(iv) "కర్మధారయమున మువర్ణమునకు పుంపులగు" ఇది ఏ సంధికి చెందిన సూత్రము ?

(A) గసడదవాదేశ సంధి (B) రుగాగమ సంధి

(C) పడ్వాదుల సంధి (D) పుంప్వాదేశ సంధి

5. ఛందస్సునకు సంబంధించిన కింది వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా – ఈ పద్యపాదము ఏ ఛందస్సుకు చెందినది ?

(A) ఉత్పలమాల (B) శార్దూలము

(C) మత్తేభము (D) చంపకమాల

(ii) పై పద్య పాదమునందు గల గణములు ......... ?

(A) మ, స, జ, స, త, త, గ (B) న, జ, భ, జ, జ, జ, ర

(C) స, భ, ర, న, మ, య, లగ (D) భ, ర, న, భ, భ, ర, వ

(iii) ప్రాస అనగా ... ?

(A) పద్యపాదములో మొదటి అక్షరము (B) పద్యపాదములో మూడవ అక్షరము

(C) పద్యపాదములో రెండవ అక్షరము (D) పద్యపాదములో పదవ అక్షరము

(iv) మత్తేభ వృత్త పద్య పాదము నందు యతి స్థానం ఎన్నవ అక్షరము ?

(A) పదవ అక్షరము (B) పదమూడవ అక్షరము

(C) "పదకొండవ అక్షరము" (D) పదునాల్గవ అక్షరము

6. ఈ క్రింది సమాసాలకు చెందిన ప్రశ్నలలో ఏవైనా **నాలుగింటిని** గుర్చించి రాయండి. 4 × 1 = 4

(i) అన్య పదార్థ ప్రాధాన్యత గలది.

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

(ii) "శివ పార్వతులు" దీనికి విగ్రహ వాక్యం

(A) శివుడు ఇంకా పార్వతి (B) శివుడునూ, పార్వతియును

(C) శివుడు కూడా, ఇంకా పార్వతి (D) పార్వతి కూడా, శివుడు కూడా

(iii) "కమల దళాయతాక్షి" ఏ సమాసానికి ఉదాహరణము ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

(iv) విద్యయే ధనము –ఏ సమాసము ?

(A) ద్విగు సమాసం (B) బహువ్రీహి సమాసం

(C) రూపక సమాసం (D) ద్వంద్వ సమాసం

7. ఈ క్రింది అలంకారాలలో **నాలుగింటికి** అడిగిన విధంగా జవాబులు గుర్తించండి. 4 × 1 = 4

(i) క్రమాలంకారానికి గల మరొక పేరేమిటి ?

(A) యథాలంకారం (B) యథాసంఖ్యాలంకారం

(C) యథాతథాలంకారం (D) యథాక్రమాలంకారం

(ii) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ.

(A) వర్షదేవత చినుకు పూలను జల్లింది.

(B) హనుమంతుడు సముద్రమును దాటెను.

మహాత్ములకు సాధ్యముకానిది లేదు గదా !

(C) హిమాలయ పర్వత శిఖరాలు చుక్కలను ముద్దాడు చున్నవి.

(D) ఆ పడతి మోము పున్నమి నాటి చంద్రబింబము వలె మనోహరముగా ఉన్నది.

(iii) అతిశయోక్తి అలంకార లక్షణం

(A) ఉపమానోపమేయములకు సాదృశ్యము చెప్పుట

(B) క్రమముననుసరించి అన్వయించుట

(C) సమర్థించవలసిన అర్థాన్ని సమర్థించుట

(D) గోరంతలు కొండంతలు చేసి చెప్పుట

(iv) యథాసంఖ్యాలంకారానికి ఉదారణ

(A) జింకలు బిత్తర చూపులు చూస్తూ చెవులు నిగిడ్చి చెంగుచెంగున గెంతుతున్నాయి.

(B) బొంబాయి నగరమునందలి వర్తకులు కుబేరునకు కూడా ధన సహాయము చేయగలరు.

(C) రామలక్ష్మ ణులకు సీతా ఊర్మిళలతో వైభవముగా వివాహము జరిగెను.

(D) మాధవుడు మనలను రక్షించుగాక.

8. ఈ క్రింది వానిలో **రెండింటికి పర్యాయపదాలు గుర్చింతి జవాబు పత్రంలో రాయండి.** **2 × 2 = 4**

(i) భాస్కరుడు ఆరోగ్య ప్రదాత. ఇనుడు లోకబాంధవుడు.

(A) చంద్రుడు, భానుడు (B) భాస్కరుడు, ఇంద్రుడు

(C) భాస్కరుడు, ఇనుడు (D) ప్రదాత, భాస్కరుడు

(ii) వృక్షములు మానవుని రక్షిస్తాయి. తరువులు మనకు వలసిన వనరులను సమకూరుస్తాయి.

(A) తరువులు, వనరులు (B) రక్షించు, సమకూర్చు

(C) రక్షించు, వృక్షము (D) వృక్షములు, తరువులు

9. ఈ క్రింది జాతీయాలలో **రెండింటికి** అర్థమును గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 2 = 4**

(i) నేలవిడిచి సాముచేయు

(A) సాహసము (B) దుస్సాహసం

(C) నిర్ణయించుట (D) నేలను వదిలి గరిడీ సాము చేయుట

(ii) వెన్నుపోటు

(A) వెన్నును పొడవడం (B) మోసం చేయడం

(C) వీనుల విందు చేయడం (D) వెన్నెముకను నరకడం

10. ఈ కింది వానిలో **రెండు** సామెతలకు సరైన అర్థమును గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 2 = 4**

(i) "అందరూ అందలమెక్కితే మోసేదెవరు"

(A) కొందరైనా పనిచేసే వారుండాలి అనే అర్థంలో ఇది ప్రయోగిస్తారు.

(B) పనికి పోతరాజు తిండికి తిమ్మరాజు అనే అర్థంలో ఇది ప్రయోగిస్తారు.

(C) పనికి బద్ధకించేవాడు ప్రయోజనం శూన్యం అనే అర్థంలో ఇది ప్రయోగిస్తారు.

(D) అందలం ఎక్కడానికి అందరూ ఆశ పడతారు అనే అర్థంలో ఇది ప్రయోగిస్తారు.

(ii) "ఆకలి రుచి ఎరగదు నిద్ర సుఖమెరుగదు."

(A) రుచి ఎరుగని ఆకలి – సుఖమెరుగని నిద్ర అనే సందర్భంలో

(B) ఆత్రుతగా ఉన్నప్పుడు దేనిని పట్టించుకోం అనే సందర్భంలో

(C) ఆకలి కోసం నిద్ర పోయేవాడు అనే సందర్భంలో

(D) ఆకలికి తట్టుకోలేదు – పనికి బద్ధకస్తుడు అనే సందర్భంలో

11. ఈ కింది వానిలో **ఒక** ప్రక్రియను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 1 = 2**

(i) గోలకొండ పట్టణం – పాఠము ఏ ప్రక్రియకు చెందినది ?

(A) వచన కవిత (B) కథానిక

(C) భాషా వ్యాసం (D) చారిత్రక వ్యాసం

(ii) భిక్ష – పాఠ్యాంశము ఏ ప్రక్రియకు చెందినది ?

(A) కావ్యము (B) మినీ కవిత

(C) శతకము (D) పురాణము

12. (1) కింది పరిచిత గద్యాంశమును చదివి, దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన సమాధానములను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

మహబూబ్ నగర్ వాళ్ళ భాష తెలుగుతనం కలిగి ఉంటుంది. సురవరం ప్రతాపరెడ్డి గారిది కూడా మహబూబ్ నగర్ జిల్లానే. వారి రాతలోనూ, మాటలోనూ మహబూబ్ నగర్ జిల్లా ప్రాంతీయత కనిపించేది. రెడ్డిగారి స్వగ్రామం నీళ్ళు లేని ఇటిక్యాలపాడు. ఒకప్పుడు నిజాం రాజ్యంలోని రాయచూర్ జిల్లాకు చెందినదే. భాషా ప్రయుక్త రాష్ట్రాలేర్పడినప్పుడు రాయచూర్ జిల్లాలో కొంతభాగం కర్ణాటకలో చేరిపోయింది. కొంతభాగం మహబూబ్ నగర్ జిల్లాలో కలిసిపోయింది. అలంపూర్ బ్రహ్మేశ్వరాలయాన్ని పునరుద్ధరించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న గడియారం రామకృష్ణశర్మగారు మంచి పండితులు, పరిశోధకులు, పత్రికా నిర్వాహకులు. హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడటానికి కారకులైన కొందరు ముఖ్యుల్లో గడియారం వారొకరు. వారూ నాకు అనేక విషయాలు తెలియజేసినారు కాబట్టి నాకు గురుస్థానీయులే.

**ప్రశ్నలు :**

(i) సురవరం ప్రతాపరెడ్డి గారు ఏ జిల్లాకు చెందినవారు?

(A) మహబూబ్ నగర్ జిల్లా (B) ఖమ్మం జిల్లా

(C) హైదరాబాద్ జిల్లా (D) ఆదిలాబాద్ జిల్లా

(ii) సురవరం ప్రతాపరెడ్డి గారి స్వగ్రామం

(A) ఇటిక్యాలపాడు (B) ముత్యాలంపాడు

(C) నాగవరప్పాడు (D) మధునాపురం

(iii) అలంపూర్ బ్రహ్మేశ్వరాలయాన్ని ఎవరు పునరుద్ధరించారు ?

(A) సురవరం ప్రతాపరెడ్డిగారు

(B) కప్పగంతుల లక్ష్మ ణశాస్త్రిగారు

(C) చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు

(D) గడియారం రామకృష్ణశాస్త్రిగారు

(iv) హైదరాబాదులో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడటానికి ముఖ్య కారకులు

(A) సురవరం ప్రతాపరెడ్డిగారు

(B) కప్పగంతుల లక్ష్మ ణశాస్త్రిగారు

(C) సన్ని ధానం సూర్యనారాయణ శాస్త్రి

(D) గడియారం రామకృష్ణశర్మ

**లేదా (OR)**

12. (2) కింది పరిచిత పద్యమును చదివి, దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన సమాధానములను గుర్తించి రాయండి.

వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చి హస్తసం
జ్ఞాదరలీల రత్న ఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

**ప్రశ్నలు :**

(i) కాశీనగరం అనే బంగారు పీఠమును అధిరోహించినదెవరు ?

(A) సరస్వతి (B) అనసూయ

(C) ఆదిమ శక్తి (D) అరుంధతి

(ii) చేతితో రమ్మని ఎవరు ఎవరిని పిలిచారు ?

(A) వ్యాసుడ్ని పార్వతి (B) శివుణ్ని ఆదిమశక్తి

(C) వాల్మీకిని పార్వతి (D) అగస్త్యుణ్ని శివుడు

(iii) ఆమె అలా సంజ్ఞ చేసినపుడు ధ్వనించినవేవి ?

(A) గులకరాళ్ళు (B) బండరాళ్ళు

(C) ఆభరణాలు (D) ఎండుటాకులు

(iv) హాటకము అనగా ________ అని అర్థము ?

(A) కనకము (B) తగరము

(C) ఇనుము (D) రాగి

## విభాగం – 'డి'

13. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** సంగ్రహముగా సమాధానములు రాయండి. $2 \times 2 = 4$

(i) హాలికుడు తనకు కావలసిన వసతి సౌకర్యాలు ఏ విధంగా ఉంటే తృప్తి చెందుతాడో రాయండి ?

(ii) శతక పదయ లక్షణాలను రాయండి.

(iii) నగరంలో మానవుని జీవన విధానాన్ని గురించి రాయండి.

(iv) ఆకలితో ఉన్న వ్యాసుడు కాశీనగరాన్ని ఎందుకు శపించాలనుకున్నాడు ?

14. కింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** సంగ్రహముగా సమాధానములు రాయండి. $2 \times 2 = 4$

(i) సామల సదాశివ గారి రచనాశైలి ఎటువంటిదో రాయండి ?

(ii) సంపాదకీయాలు పత్రికలలో ఎందుకు రాస్తారు ?

(iii) గోలకొండ పట్టణ రూపకర్త ఎవరు ? దాని రూపురేఖలు ఏ విధంగా తీర్చిదిద్దినాడు ?

15. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి** విపులముగా సమాధానము రాయండి. $1 \times 4 = 4$

(i) నగరగీతం కవిత ద్వారా అలిశెట్టి ప్రభాకర్ అందించిన సందేశమేమి ?

(ii) దానశీలము పాఠ్యభాగము ద్వారా నీవు గ్రహించిన విషయమును వివరింపుము.

16. కింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి** విపులముగా సమాధానము రాయండి. $1 \times 4 = 4$

(i) "సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి" - ఈ విషయాన్ని సమర్థించండి.

(ii) గోలకొండ పట్టణము విశిష్టతను తెలుపండి.

17. కింది పద్యములలో ఏదేని **ఒకదానికి** అన్వయక్రమముతో ప్రతిపదార్థము రాయండి. **1 × 6 = 6**

(i) సిరి లేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో
హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా ! నీతివాచస్పతీ

(ii) కారే రాజులు ? రాజ్యముల్ గలుగవే ? గర్వోన్నతిం బొందరే
వారేరి సిరి మూట గట్టుకొని పోవంజాలిరే ? భూమిపైఁ
బేరైనం గలదే ? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు ? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా ?

18. కింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** విపులముగా సమాధానాములు రాయండి. **2 × 4 = 8**

(i) రామ రావణ యుద్ధాన్ని వివరించండి.

(ii) త్రిజట స్వప్న వృత్తాంతమును విశదపరచండి.

(iii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(iv) రామాయణం ఎందుకు చదవాలి ?